గన్‌ఫౌండ్రి డివిజన్ రామకోట్‌లో జరిగిన శోభాయాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఆశిశ్‌కుమార్ యాదవ్ తదితరులు –అబిడ్స్

పటేల్ నగర్ హనుమాన్ ఆలయంలో అన్నప్రసాదం వితరణ చేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్



హనుమాన్ జయంతి సందర్భంగా ఆసిఫ్‌నగర్ డివిజన్ సబీల్‌నగర్‌లో గల హనుమాన్ ఆలయంలో శనివారం ఆలయకమిటీ ఛైర్మన్ దిద్దె పెంటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.రవితేజ, మధుసూదన్ తదితరులు హోమం తదితర పూజా కార్యక్రమాలలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. – తెలుగు యూనివర్సిటీ

హనుమాన్ పూజల్లో పాల్గొన్న నాయకులు కూరాకుల కృష్ణ – మెహిదీపట్నం

హనుమాన్ పూజలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఏ కృష్ణ – మెహిదీపట్నం

భక్తి, శ్రద్ధలతో హనుమాన్ జయంతి

తురాబ్‌నగర్‌లో నిర్వహించిన హనుమాన్ పూజల్లో.. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ప్రసన్నాంజనేయస్వామి శోభాయాత్రలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట/ కాచిగూడ , ఏప్రిల్ 12: హనుమాన్ జయంతి వేడుకలను అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో శనివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు దూ సరి లావణ్య, విజయ్‌కుమార్‌గౌడ్, అమృత, కన్నె ఉమాయాదవ్ తదితరులు ఆయా డివిజన్లలో గల హనుమాన్ దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. తురాబ్‌నగర్‌లోని శ్రీపార్వతి రాజరాజేశ్వరి దేవాలయంలో ఎమ్మెల్యే వెంకటేశ్ పూజలు నిర్వహించారు.

వైభవంగా ప్రసన్నాంజనేయస్వామి శోభాయాత్ర..

గోల్నాక : అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.

చెప్పల్ బజార్ హనుమాన్ ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే వెంకటేశ్

గౌలిగూడ నుంచి వీరహనుమాన్ విజయ యాత్ర..

జియాగూడ : బజరంగ్‌దళ్, విశ్వ హిందూ పరిషత్‌ల ఆధ్వర్యంలో గౌలిగూడలోని చారిత్రాత్మక రామ మందిరంలో హనుమంతునికి మహా యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అయోధ్య రామ మందిర ట్రస్టు సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యుడు రామ్ విలాస్ వేదాంతి, ఎమ్మెల్సీ ఎం. కొమురయ్య, బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివ రామ, విశ్వహిందూ పరిషత్ నాయకులు లక్ష్మీనారాయణ, కుమారస్వామి, ఏం రామరాజులు హాజరై పూజల అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు.

గోల్నాక హనుమాన్ ఆలయంలో పూజలు చేసిన కార్పొరేటర్ దూసరి లావణ్య

హర్రాస్‌పెంట ఆంజేయస్వామి ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రాజేందర్ పటేల్‌గౌడ్ తదితరులు

జియాగూడలో పూజల్లో పాల్గొన్న భక్తులు

కోఠి హనుమాన్ వ్యాయామశాల మందిర్‌లో జరిగిన పూజలలో పాల్గొన్న బజరంగ్ సేన నాయకులు ఏఆర్ లక్ష్మణ్ రావు తదితరులు – అబిడ్స్

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, ఏప్రిల్ 12: అంబర్ పేట నియోజకవర్గంలో దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. శనివారం గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ ఇండియా కమిటీ సహకారంతో పలువురు దివ్యాంగ మహిళలకు బ్యాటరీతో నటిచే మూడు ట్రై సైకిళ్లను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా వాహనాలు తీసుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ ఇండియా అంబర్ పేట నియోజకవర్గం కమిటీ అధ్యక్షుడు మంద భిక్షపతి యాదవ్, ఉపాధ్యక్షులు సిందం నర్సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల బాబూరావు, జనరల్ సెక్రెటరీ కాసా ప్రవీణ్, మహిళా అధ్యక్షురాలు సరిత భాయ్, సెక్రెటరీ గీత శివాని, దాక్షాయిని తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా కార్పొరేటర్ కుమారుడి వివాహం

బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మా వెంకటరెడ్డి కుమారుడు నరేన్ వివాహం శనివారం జీఎంఆర్ ఎరేనా హాల్ లో వేడుకగా జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, జగదీశ్వర్‌రెడ్డిలతో పాటు పలువురు కార్పొరేటర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను దీవించారు.

– అంబర్‌పేట, ఏప్రిల్ 12

గోషామహల్ నియోజకవర్గంలోని దూళ్‌పేట ఆకాష్‌పురి గుడి ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ – అబిడ్స్

పనిచేయని వెబ్‌సైట్..ఆందోళనలో

రాజీవ్‌యువ వికాసం లబ్ధిదారులు

గోల్నాక, ఏప్రిల్ 12: తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పథకానికి దరఖాస్తు చేసేందుకు ఈ నెల14 సోమవారం చివరి తేగా కాగా... గడువు లోపు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు లబ్ధిదారులు ఆన్ లైన్ సెంట్లర్ల వద్ద భారులు తీరుతున్నారు. అయితే గత నాలుగు రోజులుగా సర్వర్ మొరాయిస్తుండంతో దరఖాస్తు చేసుకోవడం లబ్ధిదారులకు కష్టసాధ్యంగా మారింది. దరఖాస్తు ఫారం నమోదు సమయంలో వెబ్ సైట్ హ్యాంగ్ అవుతోంది. ఇది దరఖాస్తుదారులతో పాటు మీసేవా నిర్వాహకులకు కూడా చిరాకు కలిగిస్తోంది.

యువకుల పాలిట శాపంగా అధికారుల అనాలోచిత నిర్ణయం ..

శనివారం ఈ నెల 12న రెండవ శనివారంతో పాటు హనుమాన్ జయంతి, 13న ఆదివారం. ఆ రోజు ప్రభుత్వ ఆఫీసులకు సెలవు, ఇక 14న సోమవారం.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నేషనల్ హాలిడే ప్రకటించింది. అందువల్ల సోమవారం కూడా ప్రభుత్వ ఆఫీసులు పనిచెయ్యవు. ఇప్పటికే దరఖాస్తు గడువు పొడగించిన ప్రభుత్వం ఈనెల 14 వ తేదీ చివరి గడువు ప్రకటించినప్పటికీ మూడు రోజులు పాటు వరుస సెలవులను పరిగణంలోకి తీసుకోకుండా అధికారులు చివరి తేదీని నిర్ణయించడం ఓ వైపు గత నాలుగు రోజులుగా సంబంధిత వెబ్ సైట్ సర్వర్లు మొరాయిస్తుండం లబ్ధిదారులకు శాపంగా మారింది. మరి ఈ సమస్యలపై మరో సారి గడువు పొడగిస్తారా లేదా.. సర్వర్లను సరి చేసి సమస్యను పరిష్కరించి సజావుగా దరఖాస్తు ప్రక్రియ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటారా అనే విషయం వేచి చూడాల్సి ఉంది.

'సంతోషాల గాలిపటం' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు సి.మృణాళిని

రవీంద్రభారతి,ఏప్రిల్ 12: ప్రముఖ బాల సాహితీవేత్త జొన్నగడ్డ శ్యామల రచించిన బాలల కథ సంపుటి 'సంతోషాల గాలిపటం' పుస్తకావిష్కరణ సభ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అమరవాది ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాహిత్య అకాడమీ కన్వీనర్ సి.మృణాళిని, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా.మామిడి హరికృష్ణ, సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నాగోజు బాలాచారి , చొక్కపు వెంకటరమణ, శీలా సుభద్రాతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సి.మృణాళిని మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ప్రాత్రికేయురాలిగా బాలల కోసం రాస్తూ పనిచేస్తున్న శ్యామల పుస్తకం రావడం సంతోషంగా ఉందన్నారు. 70పైగా కథలు, 40వరకు బాలల కథలు రాసి పిల్లల మనస్తత్వాన్ని శ్యామల తెలుసుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. డా.పత్తిపాక మోహన్ అధ్యక్షతన జరిగిన సభలో సంతోషాల బాలసాహితీవేత్త డా.వి.ఆర్. శర్మద పరిచయం చేయగా అమరవాది ఫౌండేషన్ అధ్యక్షులు డా.అమరవాది నీరజ, డా.హారిక చెరుకుపల్లి కార్యక్రమాన్ని సమన్వం చేశారు. చందమామ రచయిత మాచిరాజు కామేశ్వరావు, శాంతారావు, కూర చిదంబరం, డా.సగిలి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

మెహిదీపట్నం, ఏప్రిల్ 12 : కార్వాన్ నియోజకవర్గంలోని లంగర్ హౌస్ డివిజన్లోని రింగ్‌రోడ్డు సమీపంలో హనుమాన్ ఆలయం వద్ద డ్రైనేజీ కారణంగా కలుగుతున్న సమస్యలను పరిష్కరించడానికి జీహెచ్ఎంసీ సర్కిల్ 13 అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆలయ సమీపంలో నాలా మరమ్మతుల పనులను ప్రారంభించారు. ఈ పనులను ఇంజినీరింగ్ ఈ ఈ వెంకట శేషయ్య, ఎం ఐ ఎం నాయకుడు వజీ ఉజ్జమ సిద్ధికి పర్యవేక్షించారు. పనులు తొందరగా పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామని ఈ ఈ వెంకట శేషయ్య తెలిపారు.

గర్జన సన్నాహక సభను విజయవంతం చేయాలి

కాచిగూడ, ఏప్రిల్ 12: నేడు ఉదయం 11 గంటలకు జలవిహార్‌లో జరిగే గర్జన సన్నాహక సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు. శనివారం కాచిగూడ కార్యాలయంలో వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కుల పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు ఈ గర్జన సభకు హాజరై మున్నూరు కాపుల సత్తాను చాటాలని పిలుపునిచ్చారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కాచిగూడ, ఏప్రిల్ 12: పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వే పీఎస్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ చిమ్నా నాయక్ వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (30) ఈనెల 9వ తేదీన ఫలక్‌నుమా.. ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడతో తీవ్ర గాయాలతో పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని ఆ వ్యక్తిని ఉస్మానియా దవాఖానలో చేర్చారు.చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చట్ట సవరణ బిల్లు ఆమోదయోగ్యం కాదు

ఐలు రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పార్థసారథి

చిక్కడపల్లి, ఏప్రిల్ 12: న్యాయవాదుల చట్ట సవరణ బిల్లు ఆమోదయోగ్యం కాదని, తాజా ప్రతిపాదనలు ప్రమాదకరంని 1961 చట్టాన్నే కొనసాగించాలి. విదేశీ లాయర్లను అనుమతించవద్దని ఐలు రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పార్థసారథి ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కొత్తగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన న్యాయవాదుల (సవరణ చట్టం) 2025 బిల్లులోని పలు అంశాలను వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు.సమావేశంలో ఐలు నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాస రెడ్డి, మామిడి వెంకటరెడ్డి, మందడపు శ్రీనివాసరావు, మాధవరెడ్డి, వెంకటేష్, శర్మ, వేణుగోపాల్, రమేశ్ కుమార్ మక్కడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పుస్తక ప్రదర్శనకు అనూహ్య స్పందన

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 12 : సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణల విభాగం ప్రచురించిన గ్రంథాలను రాయితీతో పాఠకులకు విక్రయించేందుకు నాంపల్లిలో గల తెలుగు వర్సిటీ ఆవరణలో 8వ తేదీన ప్రారంభించిన ప్రత్యేక పుస్తక ప్రదర్శనకు పాఠకులనుండి అనూహ్య స్పందన లభించింది. ఈ నెల 17వరకు కొనసాగనున్నన పుస్తక ప్రదర్శనలో ప్రాచీన గ్రంథాలు, సాహిత్యం, నిఘంటువులు, సంగీత, నృత్య గ్రంథాలు, భారత, భాగవతాలు, ప్రబంధాలు, పురాణాలు, పంచకావ్యాలు, ఇతిహాసాలు, చరిత్ర గ్రంథాలతో పాటు పలు రకాల పుస్తకాలు 60శాతం రాయితీతో విక్రయానికి ఉంచడం వల్ల నగరంలోని యువతీ యువకులు, పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, భాషా ప్రియులు, పరిశోధకులు, సాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కొనుగోలుకు ఆస్తకిని చూపుతున్నారు.

రాష్ట్ర మాలజంగం మహేశ్వర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్స శ్యామ్‌రావు

రవీంద్రభారతి,ఏప్రిల్ 12: తెలంగాణ రాష్ట్రంలోని మాలజంగం మహేశ్వర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేయాలని, మా కుల దైవం వేములవాడలో మా కులం కోసం ప్రభుత్వం స్థలం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మాల జంగం మహేశ్వర్ల సంక్షేమ సంఘం ప్రనిధులు చెప్పారు.ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్స శ్యామ్‌రావు, ప్రధాన కార్యదర్శి తాలూకా రాజేందర్, ఉపాధ్యక్షుడు నిమ్మ సదానందం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మా కులానికి కులధ్రువీకణ పత్రం ఆర్డీఓ ద్వారా ఇవ్వడం ఎంతో ఇబ్బంది అవుతుందని, వెంటనే తాసీల్దార్ ద్వారా ఇచ్చే విధంగా ప్రభుత్వం జీఓ జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మా కులదైవం వేముల రాజరాజేశ్వర స్వామి అయిన్నందున వేములవాడలో మాకు ఒక స్థంలం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వేముగంటి నాగభూషణం, కోదాది భూమయ్య, ఏల్పూరి నాగరాజు, గౌడి చిరంచీవి, రామిల్ల గురుపాదం, గౌడి యోగేశ్వర్ పాల్గొన్నారు.

పేరిణి నాట్య ఉచిత శిక్షణ శిబిరం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

పేరిణి నాట్య శిక్షణ శిబిరం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ మామిడి హరికృష్ణ, పేరిణి సందీప్

రవీంద్రభారతి, ఏప్రిల్ 12: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు శ్రీమణిద్వీప ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో పేరిణి నాట్య 40 రోజుల నాట్య శిక్షణ శిబిరాలను 3 ప్రభుత్వ పాటశాలలు జడ్‌పీ హెచ్ఎస్ హైదర్షాకోట్, ఎస్ఎంఎస్ఎం జడ్‌పీహెచ్ఎస్ తోలుకట్ట, అప్పర్ ప్రాథమిక పాఠశాల కాళీమందిర్ అనే మూడు పాఠశాలలో జరుగుతుందని శ్రీమణిద్వీప ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు పేరిణి సందీప్ తెలిపారు. శనివారం దీనికి సంబంధించిన పోస్టర్‌ను భాషా సాంస్కృతిక శాఖ కార్యాలయంలో సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ పేరిణి నృత్యం తెలంగాణ గర్వంచదగ్గ నృత్యమని ఇలాంటి మంచి కార్యక్రమంలో పేరిణి నాట్యం నేర్చుకోవడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఆలోచనతో ముందుకు వచ్చిన పేరిణి సందీప్‌ను డాక్టర్ మామిడి హరికృష్ణ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పేరిణి సందీప్ మాట్లాడుతూ ఇంటి గొప్ప అవకావం కల్పించి మాకు సహకరించిన భాషా సాంస్కృతిక సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వరంగల్ సభను విజయవంతం చేయాలి

ఆర్వి మహేందర్

అబిడ్స్, ఏప్రిల్ 12 : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయడానికి గోషా మహాల్ నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పార్టీ సీనియర్ నాయకుడు ఆర్వి మహేందర్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం అయన అబిడ్స్‌లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎంతో కృషి చేసిందన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను అందించారన్నారు. ఈ నెల 27న . వరంగల్ లో జరగనున్న రజతోత్సవ మహాసభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అంబేద్కర్ జయంతికి రావాలని ఆహ్వానం

కార్వన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్‌కు ఈ నెల 14 న లంగర్ హౌస్ లో నిర్వహించే అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ శనివారం లంగర్ హౌస్ ఎస్సీ ఆర్‌పీ సొసైటీ తరపున ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నసిరుద్దీన్ సొసైటీ నాయకులు శివశంకర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 12

టోలీ చౌకిలో ఈద్ మిలాప్

టోలిచౌకిలో గోల్కొండ బోనాల కుల వృత్తుల సంఘం సలహాదారు బి.సాయిబాబాచారి, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ చారిల ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి గోల్కొండలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండటం అభినందనీయమన్నారు. సైదులు, శ్రీకాంత్, సురేశ్‌చారి పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 12

తాగునీటి కష్టాలు లేకుండా చర్యలు

మెహిదీపట్నం, ఏప్రిల్ 12: ప్రజలకు తాగునీటి కష్టాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఎమ్మెల్యేను మెహదీపట్నం,మాసబ్ ట్యాంక్, మల్లేపల్లి వివిధ ప్రాంతాల ప్రజలు కలిసి మంచినీటి సమస్యలపై ఫిర్యాదులు చేశారు. దీనికి స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.